| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 114. ఇదియేరా

ప ॥ ఇదియేరా... మన జెండా... ఎగిరేసూ దివినిండా
తరగని వెన్నెల తోడ రెపరెపలాడేనురా... ॥ ఇదియేరా ॥

చ ॥ 1 ఎందరిదో త్యాగనిరతి దాగి ఉంది తనలోన
ఎన్నెన్నో చరితలతో మనకే అది నజరాన
ఆ కీర్తిని కొనియాడగ పదములునేరాయనా
ప్రణమిల్లి భక్తితో వందనమే చేయనా ॥ ఇదియేరా ॥

చ ॥ 2 భరతావని గౌరవాన్ని పెంచుతుందిరా
మన ఉన్నతి నలు దిశలా నింపుతుందిరా
దిగంతాల అంచులకు ఎగిరేను చూడరా
మనసార ఒక్కసారి అభినందన చేయరా ॥ ఇదియేరా ॥